

ముద్రణాలయంలో శ్రమదానం చేస్తున్న డైరెక్టర్ రమణకుమార్, ఉద్యోగులు

ప్రభుత్వ ముద్రణాలయంలో స్వచ్ఛభారత్

ఖైరతాబాద్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ముద్రణాలయంలో ఉద్యోగులు స్వచ్ఛభారత్ నిర్వహించారు. శనివారం ముద్రణాలయంలో ఉన్న చెత్త, వ్యర్థ పదార్థాలను, భవనం పైనున్న చెత్త, పనికిరాని మొక్కలను తొలగించారు. ఇటీవల ఖైరతాబాద్ ప్రభుత్వ పాఠ్యపుస్తక ముద్రణాలయం డైరెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్న సీహెచ్ రమణకుమార్ సంస్థలో ఉన్న అపరిశుభ్ర వాతావరణం చూసి ఉద్యోగులతో కలసి స్వచ్ఛభారత్ నిర్వహించారు. అనంతరం ప్రెస్ ఆవరణలో మొక్కలను నాటి పచ్చదనం ప్రాముఖ్యతను ఉద్యోగులకు, కార్మికులకు తెలియజేశారు. ఇందులో ముద్రణాలయ అధికారులు వి.సంతోష్‌కుమార్, విజయ్‌కుమార్, శివానంద్, ప్రవీణ్‌కుమార్, జెఎసి నాయకులు డి.బాల్‌కుమార్, ఆర్ ఈశ్వరయ్య, విశ్వసేన, మల్లిఖార్జున్, నరహరి, నరేష్ తదితరులు ఉన్నారు.



స్టాల్‌లో దుస్తులను కొనుగోలు చేస్తున్న మహిళ

నేటితో ముగియనున్న నేషనల్ సిల్క్ ఎక్స్‌పో

బంజారాహిల్స్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): శ్రీనగర్‌కాలనీ సత్యసాయి నిగమాగమంలో ఏర్పాటు చేసిన నేషనల్ సిల్క్ ఎక్స్‌పో ప్రదర్శన ఆదివారంతో ముగియనున్నది. మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి, భాగల్‌పూర్, కాంతావర్క్, హ్యాండ్ బ్లాక్, ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కలంకారి, బెంగాల్ కాటన్, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, డిజైనర్ జాకెట్‌లు, లక్నోచికాన్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్‌గ్రామ్ గోల్డ్ జువెలరీ వంటివి ప్రదర్శనలో మహిళలను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. దేశవ్యాప్తంగా 14 నగరాలకు చెందిన చేనేతకళాకారులు తమ ఉత్పత్తులను 70కి పైగా స్టాల్స్‌లోవినియోగదారులకు అందుబాటులో ఉంచారు. ప్రదర్శన ప్రవేశ ఉచితం అని నిర్వాహకులు తెలిపారు.



సదస్సులో మాట్లాడుతున్న ఎస్‌డబ్ల్యూ యూఐఎన్‌టీయూసీ జాతీయ ప్రధానకార్యదర్శి ఆర్‌డీ.చంద్రశేఖర్, నేతలు

మహిళా కండక్టర్లకు సెకండ్‌షిఫ్ట్ డ్యూటీలు వద్దు

- **ఎస్‌డబ్ల్యూయూఐఎన్‌టీయూసీ**

హైదరాబాద్‌సిటీ, జూలై 13 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీలో మహిళా కండక్టర్లకు సెకండ్‌షిఫ్ట్ డ్యూటీలు నిలిపివేయాలని ఎస్‌డబ్ల్యూయూ ఐఎన్‌టీయూసీ జాతీయ ప్రధానకార్యదర్శి ఆర్‌డీ.చంద్రశేఖర్ అన్నారు. ఎస్‌డబ్ల్యూ యూఐఎన్‌టీయూసీ మహిళా విభాగం ఆధ్వర్యంలో తెలంగాణ ఆర్టీసీ మహిళా కండక్టర్ల సదస్సు ను శనివారం నిర్వహించారు. సదస్సులో మహిళా కండక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన మాట్లాడుతూ ఆర్టీసీలో మహిళా కండక్టర్ల పాత్ర చాలా ప్రధానమైందన్నారు. ప్రధానకార్యదర్శి అబ్రహం మాట్లాడుతూ చిన్నచిన్న కేసుల్లో మహిళా కండక్టర్లను సస్పెండ్ చేయవద్దని సూచించారు. కొంతమంది అధికారులు మహిళా కండక్టర్లకు కష్టమైన డ్యూటీలేవేస్తూ వేధిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సునీల్ శ్రీబెన్ సుశీల్, జక్కుల మల్లేష్, ఆఫీస్‌ఖాన్, సుధాకర్, ఎల్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టాలి

- **6న చలో ఢిల్లీ: ఎంపీ ఆర్. కృష్ణయ్య**

బర్కత్‌పుర, జూలై 13 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి చట్టసభలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, బీసీల సంక్షేమానికి బడ్జెట్‌లో 2 లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 6న చలో ఢిల్లీ పార్లమెంట్ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య వెల్లడించారు. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్నాటక, ఉత్తరప్రదేశ్, హరియాణ, తమిళనాడు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున బీసీ సంఘాల ప్రతినిధులు వేలాదిగా ఢిల్లీకి తరలివస్తున్నారని తెలిపారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జాతీయ బీసీ యువజన సంఘం అధ్యక్షుడు గువ్వల భరత్‌కుమార్ ఆధ్వర్యంలో బీసీ సంఘాల కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం దిగివచ్చే వరకు బీసీల పోరాటం ఆగదన్నారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, క్రిమిలేయర్‌ను రద్దు చేయాలని, విద్య, ఉద్యోగ రిజర్వేషన్లను 56 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ రంగంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలని, కేంద్రంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మాదిరిగా బీసీలకు సామాజిక రక్షణ భద్రతకై ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, జి. అనంతయ్య, సతీష్, నాగరాజు, శ్రీధర్, రోహిత్, ప్రణీత, ఉదయ్, మల్లి కార్జున్, బి. పవన్ తదితరులు పాల్గొన్నారు.

కన్నులపండువగా పెద్దమ్మ తల్లి శాకాంబరి ఉత్సవాలు

- **మొదటి రోజు అమ్మవారికి అభిషేకం**
- **దర్శనానికి పోటెత్తిన భక్తులు**



కూరగాయల అలంకరణలో దేవాలయం



శాకాంబరి దేవిగా పెద్దమ్మ తల్లి

బంజారాహిల్స్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయంలో శాకాంబరి ఉత్సవాలు కన్నులపండువగా ప్రారంభం అయ్యాయి. శనివారం ఉదయం అమ్మవారికి ప్రత్యేక అభిషేకం చేసి అనంతరం భక్తులకు దర్శన అవకాశం కల్పించారు. ఆలయంలో విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, బ్రహ్మాది రుత్విక్‌వేదం, దేవీ భాగవతం, చండీ పారాయణం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ కూరగాయలతో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. శాకాంబరిగా దర్శనమిచ్చిన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. పూజాదికాల్లో ఆలయ ఫౌండర్, మాజీ ఎమ్మెల్యే పి విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి: వక్తలు

పంజాగుట్ట, జూలై 13 (ఆంధ్రజ్యోతి): ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి వారికి ఈఎస్ఐ, పీఎఫ్ సదుపాయాలు కల్పించాలని పలువురు వక్తలు అన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు చేస్తున్న వెట్టి చాకిరి ప్రభుత్వ ఉద్యోగులు కూడా చేయడం లేదని వారన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ రాష్ట్ర ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం శనివారం జరిగింది. కమిటీ అధ్యక్షుడు పులి లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి బి.గోవర్ధన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య, రాష్ట్ర మినిమం వేజెస్ బోర్డు చైర్మన్ జనక్‌ప్రసాద్, టీజీఓఏ అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాస్‌రావు, టీఎన్జీవో అధ్యక్షుడు ఎం.జగదీశ్వర్, వివిధ సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. ఎంపీ ఈటల మాట్లాడుతూ అడ్డా కూలీలకు రూ.600 నుంచి 800 కూలీ వస్తుంది. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వారికి వచ్చినంత కూడా రావడం లేదన్నారు. మొత్తం సిస్టంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు చేసే అంత వెట్టి చాకిరి ప్రభుత్వ ఉద్యోగులు కూడా చేయరన్నారు. ఉద్యోగులకు ఏ చిన్న సమస్య వచ్చినా పెన్‌డౌన్‌లు, సమ్మెలు చేసే ఆస్కారం ఉంటది, కానీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అది కూడా లేదన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత ఉండాలి, హెల్త్ కార్డులు ఇవ్వాలని ఈటల డిమాండ్ చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల డిమాండ్లకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు.

పరీక్షలకు గడువు అడిగితే కొడుతున్నారు. ఆర్ కృష్ణయ్య

రెండు లక్షల ఉద్యోగాల భర్తీ దేవుడు ఎరుగు, ఇప్పుడు జరుగుతున్న ఉద్యోగాల పరీక్షకు గడువు ఇవ్వమని అడిగితే గొడ్లను కొట్టినట్టు కొడుతున్నారని, కోచింగ్ సెంటర్లు డబ్బులు ఇస్తే నిరుద్యోగులు ఆందోళన చేస్తున్నారని సీఎం అభాండాలు వేస్తున్నారని ఎంపీ ఆర్. కృష్ణయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. అహంకారంతో వ్యవహరిస్తే కేసీఆర్‌కి ఏ గతి పట్టిందో మీకూ అదే గతిపడుతుందని పరోక్షంగా సీఎం రేవంత్‌రెడ్డిని హెచ్చరించారు. కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేసి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ప్రపంచ బ్యాంక్ ఆదేశాలతో పొరుగు సేవల కింద తీసుకున్నారు, ఈ విధానాలను తొలగించి కాంట్రాక్టు కింద తీసుకుని రూ. 26వేల జీతం ఇవ్వాలన్నారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు చేస్తున్న ఉద్యమానికి తాను అన్నివేళలా అండగా ఉంటానని, ఏ ఉద్యమం అయినా శాంతియుతంగా చేయాలని అన్నారు. కేంద్రంలో 20 లక్షల ఉద్యోగాలు ఖాళీలుగా ఉన్నాయి, మొత్తం పొరుగు సేవల కింద తీసుకుంటున్నారని అన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను పర్మనెంట్ చేయడం జరుగుతుంది, కానీ పొరుగు సేవల సిబ్బందిని పర్మినెంట్ చేయలేమని మాట్లాడుతున్నారని అన్నారు. సమావేశంలో కమిటీ కోశాధికారి సంతోష్, వినోద్, విజయలక్ష్మి, శ్రీధర్, రాజాహ్మద్, నజీర్ పాల్గొన్నారు



మాట్లాడుతున్న ఎంపీ ఈటల రాజేందర్

విద్యుత్‌శాఖ ఎల్సీ ఇవ్వకపోవడంతో అభివృద్ధి పనుల్లో జాప్యం

హైదరాబాద్ సిటీ, జూలై 13 (ఆంధ్రజ్యోతి): విద్యుత్‌శాఖ గత మూడు నెలలుగా లైన్‌క్లియరెన్స్(ఎల్సీ)లు ఇవ్వకపోవడంతో అభివృద్ధి పనులపై ప్రభావం పడుతోందని, స్టోర్లలో మెటీరియల్ పూర్తిస్థాయిలో లభించడం లేదని తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.సి.రెడ్డి అన్నారు. శనివారంలో బాలానగర్‌లో తెలంగాణ కాంట్రాక్టర్ల ఆధ్వర్యంలో టీజీఎస్పీడీసీఎల్‌లో కాంట్రాక్టర్ల సమస్యలపై సమావేశం నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యుత్ స్టోర్లలో ఒక మెటీరియల్ ఉంటే మరో మెటీరియల్ లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ప్రైవేట్ సెక్టార్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టర్లు వెండర్‌కోడ్ తీసుకోవాలని సీఎండీ ఉత్తర్వులు జారీచేయడంతో వెండర్‌కోడ్ తీసుకున్నారని, అయినా ఇబ్బందులు తప్పడం లేదన్నారు. లైన్ క్లియరెన్స్ అంశంలో డిస్కం అవలంబిస్తున్న విధానాలతో కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు పెట్టి వారాలు గడుస్తున్నా వాటిని చార్జ్‌చేయని పరిస్థితులు నెలకొంటున్నాయని అన్నారు. దీంతో విద్యుత్ సంస్థలకు రావాల్సిన లక్షల రూపాయల విద్యుత్ బిల్లులు రాకుండా పోతున్నాయన్నారు. ప్రైవేట్ సెక్టార్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టర్లకు స్పెషలైజేషన్ ఉండాలని రాష్ట్ర ప్రధానకార్యదర్శి మారగోని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. పనుల నిర్వహణలో ఏమైనా ప్రమాదాలు జరిగితే ప్రభుత్వం నుంచి తమకు ఎలాంటి సహాయం అందడం లేదన్నారు. తెలంగాణ ఎలక్ట్రిసిటీ లైసెన్సింగ్ బోర్డు మాజీ సభ్యుడు నక్కయాదగిరి మాట్లాడుతూ ప్రైవేట్, ప్రభుత్వ ఇండస్ట్రియల్, కమర్షియల్ ఇలా ఏ రంగంలో పనిచేసిన కాంట్రాక్టర్ అనే వ్యక్తి తెలంగాణ ఎలక్ట్రికల్ లైసెన్స్ పొందాలన్నారు. కార్యక్రమంలో ఎలక్ట్రికల్ లైసెన్సింగ్ బోర్డు సభ్యుడు నేమాల బెనర్జీ, రాష్ట్రకార్యవర్గ సభ్యులు ఆలూరు మహేందర్, ఆర్.ప్రదీప్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, అశోక్, జి.చక్రధర్‌రావు, పుల్లారావు, మాణిక్యాలరావు, రవీందర్‌గౌడ్, కనుకాచారి, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.



ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ల సమావేశంలో మాట్లాడుతున్న లైసెన్సింగ్ బోర్డు మాజీ సభ్యుడు నక్కయాదగిరి, జి.సి.రెడ్డి

విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

పుస్తక పఠనలో 8వ తరగతి విద్యార్థి ఆకర్షణను స్ఫూర్తిగా తీసుకోవాలి: హైదరాబాద్ డిస్ట్రిక్ట్ ప్రొటెక్షన్ అధికారి

పద్మారావునగర్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని, పుస్తకపఠనంలో ఆసక్తిని పెంపొందించడానికి హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న ఆకర్షణ సతీష్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని హైదరాబాద్ డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. బోయగూడలోని నవజీవన అనాథ బాలికల హాస్టల్‌లో ఆకర్షణ వారి తల్లిదండ్రుల సహకారంతో ఏర్పాటు చేసిన ఓపెన్ లైబ్రరీని శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అతిచిన్న వయస్కురాలైన ఆకర్షణ ఒక సంఘటన ద్వారా స్ఫూర్తి పొంది, వేల పుస్తకాలను సేకరించి, తెలుగు రాష్ట్రాలతో పాటుగా తమిళనాడులోని పలు చోట్ల లైబ్రరీలను ఏర్పాటుచేయడం గొప్ప విషయమన్నారు. తను చేస్తున్న సేవలకు గుర్తింపుగా భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ప్రధాని మోదీ వంటి ఎందరో ప్రముఖులు ఆమెను అభినందించారన్నారు. ఈ లైబ్రరీని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆకర్షణ తండ్రి సతీష్‌కుమార్ మాట్లాడుతూ '2021 సంవత్సరంలో కొవిడ్ బాధితులకు ఎంఎన్‌జే ఆస్పత్రిలో ఆహారం అందిస్తుండగా, అక్కడి చికిత్స పొందుతున్న ఓ వ్యక్తి కాలక్షేపానికి పుస్తకాలు ఇవ్వాలని అడుగగా, తన కుమార్తె ఆకర్షణకు వచ్చిన ఆలోచన మేరకు ఓపెన్ లైబ్రరీలు' ఏర్పాటు చేశామని తెలిపారు. ఇప్పటి వరకు వివిధ ప్రాంతాలలో 14 లైబ్రరీలను ఏర్పాటుచేశామన్న ఆయన అపార్టుమెంటు వాసులు, స్నేహితులు, బంధువుల నుంచి దాదాపుగా 9 వేల పుస్తకాలను సేకరించామని తెలిపారు. తన కుమార్తె చేస్తున్న సేవలను గుర్తించిన ప్రధానిమోదీ ఈ విషయాన్ని 2023, సెప్టెంబర్ 24న మన్‌కిబాత్ 105వ ఎపిసోడ్ కార్యక్రమంలో ప్రస్తావించారని తెలిపారు. భవిష్యత్‌లో ప్రారంభించే 25వ లైబ్రరీ ప్రారంభోత్సవానికి స్వయంగా ప్రధాని హాజరవుతానని మాటిచ్చారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కార్యక్రమంలో హైదరాబాద్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు తస్నీరు ప్రమోద, విజయభాస్కర్, సయ్యద్ నబీ, జీవిత, హైదరాబాద్ యూనిసెఫ్ ప్రోగ్రామ్ మేనేజర్ డేవిడ్‌రాజ్, ఇఫ్లూ రిటైర్డ్ ప్రొఫెషనల్ అసిస్టెంట్ (లైబ్రరీ) టీ.వీ.ప్రఫుల్లా చంద్ర, కేంద్రం బాలికలు, నన్స్, సిబ్బంది పాల్గొన్నారు.



కార్యక్రమానికి హాజరైన ముఖ్యఅతిథులతో ఆకర్షణ సతీష్

దొంగల ముఠా అరెస్ట్

- **12 బైక్‌లు స్వాధీనం**

హైదరాబాద్ సిటీ, జూలై 13(ఆంధ్రజ్యోతి): వివిధ ప్రాంతాల్లో రెక్కీ చేసి, ద్విచక్ర వాహనాలను చోరీ చేస్తున్న దొంగల ముఠాను పట్టుకున్నారు మీర్‌చౌక్ పోలీసులు. మొత్తం ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. సౌత్‌జోన్ డీసీపీ స్నేహమెహరా శనివారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ఉప్పుగూడకు చెందిన గాదె శివరాజ్, బోడుప్పల్‌కు చెందిన మల్లం గణేష్, వలిగొండకు చెందిన పులిపాల్పుల శివ, నకిరేకల్‌కు చెందిన మల్లం నర్సింహ, తిప్పర్తికి చెందిన ఏపూరి విద్యాసాగర్‌లు ఒక ముఠాగా ఏర్పడి నగరంలోని పలు ప్రాంతాల్లో రెక్కీ చేసి, ద్విచక్ర వాహనాలు చోరీ చేస్తున్నారు. వాటిని ఇతర జిల్లాలకు తరలించి తక్కువ ధరకు అమ్మేసి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ క్రమంలో జూన్ 29న మీరాలంమండి వద్ద నరేష్‌కుమార్ అనే వ్యాపారి తన హోండా యాక్టివాను పార్కింగ్ చేయగా.. ఎవరో దుండగులు చోరీ చేశారు. దాంతో బాధితుడు మీర్‌చౌక్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దాంతో రంగంలోకి దిగిన మీర్‌చౌక్ పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా టెక్నికల్ ఎవిడెన్స్‌ను సేకరించి దొంగల ముఠాను పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 12 బైక్‌లను రికవరీ చేశారు.



సనత్‌నగర్ బీజేపీ మైనార్టీ మోర్చా

కన్వీనర్‌గా ఊట్ల కిరీటా

బేగంపేట, జూలై 13 (ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్ నియోజకవర్గం బీజేపీ మైనార్టీ మోర్చా కన్వీనర్‌గా బన్సీలాల్‌పేటకు చెందిన ఊట్ల కిరీటా నియమితులైయ్యారు. శనివారం బేగంపేటలోని పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్‌రెడ్డి, బీజేవైఎం నేత మర్రి పురురవారెడ్డి ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు. బీజేపీలో మహిళలకు అధిక ప్రాధాన్యం ఉంటుందని, ప్రధాని నరేంద్ర మోదీ మహిళా బిల్లు తీసుకురావడమే నిదర్శనమని కిరీటా అన్నారు.

రేపు ప్రపంచ యువజన నైపుణ్య దినోత్సవం

బంజారాహిల్స్‌లోని సేవాలాల్ బంజారా భవన్‌లో...

బంజారాహిల్స్, జూలై 13(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ సెట్విన్ ఆధ్వర్యంలో జూలై 15న 'ప్రపంచ యువజన నైపుణ్య దినోత్సవం' వేడుకలను నిర్వహిస్తున్నామని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.వేణుగోపాలరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. బంజారాహిల్స్‌లోని సేవాలాల్ బంజారా భవన్‌లో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అధ్యక్షతన జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎంపీ ఎం. అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీలు సురభి వాణిదేవి, మీర్జా రెహ్మత్ బేగ్ ఖాద్రి, రాష్ట్ర యువజన సర్వీసులు, పర్యాటక, క్రీడలశాఖ ముఖ్య కార్యదర్శి ఏ. వాణి ప్రసాద్, కార్పొరేటర్ ఎం. కవితగోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొంటారని వివరించారు. అనంతరం సెట్విన్‌లో ప్రవేశ పెట్టబోయే నూతన కోర్సులను, ఆన్‌లైన్ తరగతులకు సంబంధించి రూపొందించిన వెబ్‌పోర్టల్‌ను వారు ప్రారంభిస్తారని తెలిపారు.

కుస్తీ పోటీల్లో సత్తా చాటిన

బల్కంపేట యువకుడు



కాంస్య పతకం, సర్టిఫికేట్ చూపుతున్న దుర్గా ప్రసాద్

అమీర్‌పేట, జూలై 13 (ఆంధ్రజ్యోతి): రెజ్లింగ్ పోటీలో (కుస్తీ) బల్కంపేట వీరహనుమాన్ వ్యాయమశాలకు చెందిన ముత్యాల దుర్గాప్రసాద్ సత్తాచాటాడు. ఇటీవల నగరంలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగిన రెజ్లింగ్ పోటీల్లో 72 కేజీల విభాగంలో పాల్గొన్న దుర్గాప్రసాద్ తృతీయ స్థానంలో నిలిచి కాంస్య పతకం సాధించారు. శనివారం బీజేఆర్ నగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మిరియాల నవీన్‌రాజ్.. దుర్గాప్రసాద్‌కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం నవీన్‌రాజు మాట్లాడుతూ ఒకే వ్యాయమశాలలో శిక్షణ పొంది మెడల్స్ సాధించిన యువకుల పట్ల శిక్షణ ఇచ్చే పహిల్వాన్ వివక్షత చూపడం సరియైనది కాదన్నారు. ఈ వ్యాయమశాలలో నలుగురు మెడల్స్ సాధించగా ముగ్గురిని మాత్రమే వ్యాయమశాల కోచ్ రాజు పహిల్వాన్ ప్రోత్సహించి, కాంస్య పతకం సాధించిన దుర్గాప్రసాద్‌ను పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు. ఈ విషయమై బస్తీవాసులతో కలిసి కోచ్ రాజు పహిల్వాన్‌ను నిలదీస్తామన్నాడు.

5 టన్నుల రేషన్ బియ్యం స్వాధీనం

యూసుఫ్‌గూడ, జూలై 13 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా గోదాంలో నిల్వచేసిన రేషన్ బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మధురానగర్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. జవహర్ నగర్‌లో కొందరు వ్యక్తులు రేషన్ బియ్యాన్ని గోదాంలో నిల్వ చేసినట్టు సమాచారం అందింది. దీంతో ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు, మధురానగర్ సిబ్బంది శనివారం జవహర్‌నగర్‌లోని గోదాముపై దాడి చేసి తనిఖీ లు నిర్వహించారు.

ఆరు టన్నుల బియ్యం, గోధుమలు సీజ్ చేశారు. సయ్యద్ షానవాజ్, అబ్దుల్ రషీద్, ఎండీ యాసిన్, సయ్యద్ సర్ఫరాజ్ గోదలో రేషన్ బియ్యాన్ని నిల్వచేసి అక్రమంగా విక్రయించేందుకు ఉంచారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా రేషన్‌కార్డు దారుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి అధిక ధరకు విక్రయిస్తున్నట్లు అంగీకరించారు. ఐదు టన్నుల బియ్యం, ఒక టన్ను గోధుమలు స్వాధీనం చేసుకుని అసిస్టెంట్ సివిల్ సప్లై ఆఫీసర్ ఆదిత్యకు అప్పగించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

రూ. 50 వేలు, 2 తులాల బంగారం తేవాలి

అదనపు కట్నం కోసం వేధిస్తున్న భర్తపై ఫిర్యాదు

యూసుఫ్‌గూడ, జూలై 13 (ఆంధ్రజ్యోతి): నేను రావాలంటే రూ.50 వేలు, తులం బంగారం తేవాలని భర్త తేల్చి చెప్పాడు. అదనపు కట్నం కోసం వేధిస్తున్న భర్తపై శనివారం మధురానగర్ పోలీస్ స్టేషన్‌లో భార్య ఫిర్యాదు చేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ గన్నవరం ప్రాంతానికి చెందిన మహిళకు గతంలోనే పెళ్లి కాగా భర్త చనిపోయాడు. ఆమెకు ఆరేళ్ల కుమారుడు ఉన్నాడు. అదే ప్రాంతానికి చెందిన మల్లేశ్వరరావు నేను నిన్ను, నీ కుమారుడిని బాగా చూసుకుంటాను, తనను పెళ్లి చేసుకోవాలని ప్రాధేయపడ్డాడు. దాంతో సంవత్సరం క్రితం వివాహం చేసుకుని బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి ఎల్బీ నగర్‌లో నివాసం ఉన్నారు. ఇటీవల రహ్మత్‌నగర్‌కు మకాం మార్చి ఇద్దరూ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కొంతకాలంగా మల్లేశ్వరరావు మద్యం తాగి భార్యను హింసించటం మొదలుపెట్టాడు. నాలుగు రోజుల క్రితం భార్యకు చెప్పకుండా గన్నవరం వెళ్లాడు. భార్య ఫోన్ చేసి ఇంటికి రావాలని అడుగగా 'నేను రాను, నీ దగ్గరకు రావాలంటే రూ.50 వేలు డబ్బు, రెండు తులాలు బంగారం కావాలని' భర్త తేల్చి చెప్పాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

అపార్ట్‌మెంట్ పైనుంచి దూకి

యువతి ఆత్మహత్య

మియాపూర్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): అపార్ట్‌మెంట్ పై నుంచి దూకి ఓ యువతి ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... జనప్రియ అపార్ట్‌మెంట్స్‌లో నివాసం ఉండే బొరగడ్డ క్రిష్టాఫర్ కుమార్తె శృతి(35) ఎం.ఫార్మసీ పూర్తిచేసి ఇంటివద్దే ఉంటుంది. జాబ్ రాకపోవడం, పెళ్లి సంబంధాలు కుదరకపోవడంతో తీవ్రమనస్తాపానికి గురైంది. శనివారం ఉదయం 11 గంటల సమయంలో వారు ఉంటున్న అపార్ట్‌మెంట్ పక్క భవనం 4వ అంతస్తు పై నుంచి దూకింది. ఈ ఘటనలో శృతి తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి మియాపూర్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



హుస్సేన్ సాగర్‌లో జరుగుతున్న సెయిలింగ్ పోటీల్లో పాల్గొన్న సెయిలర్లు

భార్య హత్య కేసులో నిందితుడి అరెస్ట్

ఉప్పల్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): భార్యను కిరాతకంగా హత్యచేసి గోనె సంచిలో పెట్టి పారిపోయిన భర్తను ఉప్పల్ పోలీసులు అరెస్టు చేసి శనివారం రిమాండ్‌కు తరలించారు. ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో శనివారం మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి, ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ ఎలక్షన్‌రెడ్డి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. ఒడిసా కేంద్రపరా జిల్లా అయభ గ్రామానికి చెందిన ప్రదీప్‌బోలా(32), మధుమిత(24)లకు 2019లో వివాహం జరిగింది. మూడు నెలల కాపురం అనంతరం జీవనోపాధి కోసం భార్యాభర్తలు ఇద్దరు హైదరాబాద్‌లోని ఉప్పల్ న్యూభరత్‌నగర్‌లో ఉంటున్నారు. తర్వాత మధుమిత గర్భవతి కావడంతో ఒడిసాలోని ఆమె తల్లిదండ్రుల ఇంటి వద్ద వదిలి పెట్టి తిరిగి హైదరాబారాద్‌కు వచ్చాడు. మధుమితకు కుమార్తె పుట్టిన తర్వాత ప్రదీప్‌బోలా వారిని చూసేందుకు వెళ్లలేదు. దీంతో మధుమిత కేంద్రపరా పోలీస్‌స్టేషన్‌లో పోలీసులకు పిర్యాదు చేసింది. అనంతరం గ్రామ పెద్ద సమక్షంలో రాజీ కుదుర్చుకున్న ప్రదీప్. తన వెంట మధుమితను హైదరాబాద్‌కు తీసుకొచ్చాడు. ఆ తర్వాత కూడా తరుచూ దంపతులిద్దరి మధ్య గొడవల కొనసాగాయి. ఈనెల 7న ఉదయం ఇద్దరి మధ్య వివాదం ముదరడంతో ప్రదీప్ రొట్టెలు చేసే పీటతో మధుమిత తలపై బాదగా కింద పడిపోయింది. వెంటనే చున్నీని మెడకు చుట్టి చంపాడు. తర్వాత మృతదేహాన్ని సంచిలో కుక్కి బాత్‌రూమ్‌లో పెట్టి ఇంటికి తాళం వేసి కుమార్తెను తీసుకొని సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు పారిపోయాడు. అక్కడ ఒక వ్యక్తికి ఇప్పుడే వాష్‌రూమ్‌కు పోయి వస్తానని చెప్పి తన చేతిలోని పాపను ఇచ్చి పారిపోయాడు. ప్రదీప్ ఎంతకూ రాకపోవడంతో పాపను రైల్వే పోలీసుల సహాయంతో చైల్డ్ హోమ్‌కు అప్పగించారు. పారిపోయిన ప్రదీప్ తనకు తెలిసిన వ్యక్తి ద్వారా బేగంపేటలోని హోటల్‌లో పని చేస్తుండగా హోటల్ యజమాని ఇచ్చిన సమాచారంతో నిందితుడిని బేగంపేటలో అదుపులోకి తీసుకొని విచారించగా అసలు విషయం బయటపెట్టాడు. దీంతో అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు.



మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి బోనాల ఆహ్వానపత్రికను అందజేస్తున్న కట్టమైసమ్మ ఆలయచైర్మన్ గుంటి కృష్ణ తదితరులు

ఆషాఢ బోనాలకు రావాలని మంత్రి పొంగులేటికి ఆహ్వానం

బౌద్ధనగర్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): చిలకలగూడ కట్టమైసమ్మ, నల్లపోచమ్మ ఆలయంలో ఈనెల 28, 29వ తేదీన జరిగే ఆషాఢ బోనాలకు రావాలని ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ఆహ్వానించారు. టీపీసీసీ కార్యదర్శి ఆదం సంతోష్‌కుమార్, ఆలయధర్మకర్తల మండలి చైర్మన్ గుంటి కృష్ణ, సభ్యులు ఎం.జగన్‌రెడ్డి, బి.శ్రీనివాస్, ఎం.అమృత్, జంగిలి దేవేందర్‌యాదవ్, ఎస్.జానకి, దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ సంధ్యారాణి, ఆలయ కార్యనిర్వహణాధికారి మహేందర్‌గౌడ్, ప్రధానార్చకులు తిరుమలాచార్యులు తదితరులు పొంగులేటిని కలిసి సత్కరించి ఆషాడమాస బోనాల ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆలయంలో జరిగే బోనాల్లో మంత్రి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పిస్తారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

అపార్ట్‌మెంట్ పైనుంచి దూకి యువతి ఆత్మహత్య



శ్రుతి మృతదేహం

మియాపూర్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): అపార్ట్‌మెంట్ పై నుంచి దూకి ఓ యువతి ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జనప్రియ అపార్ట్‌మెంట్స్‌లో నివాసం ఉండే బొరగడ్డ కిస్టఫర్ కూతురు శ్రుతి (35) ఎం.ఫార్మసీ పూర్తిచేసి ఇంటివద్దే ఉంటుంది. జాబ్ రాకపోవడం, పెళ్లి సంబంధాలు కుదరకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురైంది. ఈ క్రమంలో శనివారం ఉదయం 11 గంటల సమయంలో వారు ఉంటున్న అపార్ట్‌మెంట్ పక్క భవనం 4వ అంతస్తు పై నుంచి దూకింది. ఈ ఘటనలో శ్రుతి తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి హుటాహుటిన చికిత్స నిమిత్తం మియాపూర్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

యువకుడి అదృశ్యం



శీలం రాజేష్

అడ్డగుట్ట, జూలై 13 (ఆంధ్రజ్యోతి): పెయింటింగ్ పనికోసమని వచ్చిన ఓ యువకుడు సికింద్రాబాద్‌లో అదృశ్యమైన ఘటన గోపాలపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సబ్‌ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్ తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ అరుంధతి కాలనీకి చెందిన శీలం సుజాత కుమారుడు శీలం రాజేష్ (19) గత నెల 29న సికింద్రాబాద్ బేగంపేట్‌లో పెయింటింగ్ పనికోసమని తన బంధువుతో ఇద్దరు కలిసి హైదరాబాద్‌కు వచ్చి పెయింటింగ్ పని ముగించుకున్నారు. సాయంత్రం సమయంలో అదేరోజు నిజామాబాద్‌కు వెళదామని సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఎదురుగా 10వ నంబర్ బస్టాపుకు ఇద్దరు కలిసి వచ్చారు. బస్సు ఎక్కే క్రమంలో శీలం రాజేష్ కనించలేదు. వెంటనే తల్లికి సమాచారం ఇవ్వడంతో బంధువులు స్నేహితుల ఇళ్లలో వాకబు చేసినా ఫలితం లేకపోవడంతో ఈనెల 10న గోపాలపురం పోలీస్ స్టేషన్‌లో తల్లి ఫిర్యాదు చేసింది. శనివారం కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ ఫుటేజీలను పరిశీలించారు. సీసీ ఫుటేజీలో శీలం రాజేష్ ఫుట్‌పాత్‌పై నడుచుకుంటూ వెళుతున్నట్లు విజువల్స్‌లో కనిపించాయి. అక్కడి నుంచి ఎక్కడికి వెళ్లాడో తెలియకపోవడంతో పోలీసులు మిస్సింగ్ కేసు కింద నమోదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

భార్యను హత్య చేసి పారిపోయిన భర్తకు రిమాండ్



ప్రదీప్ బోలా

ఉప్పల్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): భార్యను కిరాతకంగా హత్య చేసి గోనె సంచిలో పెట్టి పారిపోయిన భర్తను ఉప్పల్ పోలీసులు అరెస్టు చేసి శనివారం రిమాండ్‌కు తరలించారు. ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో శనివారం మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి, ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. ఒడిశా కేంద్రపరా జిల్లా అయబ గ్రామానికి చెందిన ప్రదీప్ బోలా(32), మధుమిత(24)లకు 2019లో వివాహం జరిగింది. మూడు నెలల కాపురం అనంతరం జీవనోపాధి కోసం భార్యాభర్తలు ఇద్దరు కలిసి హైదరాబాద్‌లోని ఉప్పల్ న్యూభరత్‌నగర్‌లో ఉంటున్నారు. తర్వాత మధుమిత గర్భవతి కావడంతో ఒరిస్సాలోని ఆమె తల్లిదండ్రుల ఇంటి వద్ద వదిలిపెట్టి తిరిగి హైదరాబాద్‌కు వచ్చాడు. మధుమితకు కుమార్తె పుట్టిన తర్వాత ప్రదీప్‌బోలా వారిని చూసేందుకు వెళ్లలేదు. దీంతో మధుమిత కేంద్రపరా పోలీస్‌స్టేషన్‌లో పోలీసులకు ఫిర్యాదు చేసింది. అనంతరం గ్రామ పెద్ద సమక్షంలో రాజీ కుదుర్చుకున్న ప్రదీప్ తన వెంట మధుమితను హైదరాబాద్‌కు తీసుకొచ్చాడు. ఆ తర్వాత కూడా తరుచూ దంపతులిద్దరి మధ్య చీటికి మాటికి గొడవలు అయ్యాయి. ఈనెల 7న ఉదయం ఇద్దరి మధ్య వివాదం ముదరడంతో ప్రదీప్ రొట్టెలు చేసే పీటతో మధుమిత తలపై బాదాడు. దీంతో ఆమె కింద పడిపోయింది. వెంటనే చున్నీని మెడకు చుట్టి చంపాడు. తర్వాత మృతదేహాన్ని సంచిలో కుక్కి బాత్‌రూమ్‌లో పెట్టి ఇంటికి తాళం వేసి కుమార్తెను తీసుకొని సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు పారిపోయాడు. అక్కడ ఒక వ్యక్తికి ఇప్పుడే వాష్‌రూమ్‌కు పోయి వస్తానని చెప్పి తన చేతిలోని పాపను ఇచ్చి పారిపోయాడు. ప్రదీప్ ఎంతకు రాకపోవడంతో పాపను రైల్వే పోలీసుల సహాయంతో చైల్డ్ హోమ్‌కు అప్పగించారు. అయితే, పారిపోయిన ప్రదీప్ తనకు తెలిసిన వ్యక్తి ద్వారా బేగంపేటలోని హోటల్‌లో పని చేస్తున్నాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు గతంలో పని చేసిన హోటల్ యజమాని ఇచ్చిన సమాచారంతో నిందితుడిని బేగంపేటలో అదుపులోకి తీసుకొని విచారించగా అసలు విషయం బయటపెట్టాడు. దీంతో అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు.



సెల్‌ఫోన్ దొంగను అదుపులోకి తీసుకున్న ఆర్పీఎఫ్ నాగమ్మ శక్తి టీం

రైల్వే స్టేషన్‌లో సెల్‌ఫోన్ దొంగల పట్టివేత

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): రైల్వేస్టేషన్‌లో ప్రయాణికుల సెల్‌ఫోన్ చోరీ చేసిన నిందితుడిని సికింద్రాబాద్ డివిజన్ ఆర్పీఎఫ్ నాగమ్మ శక్తి మహిళా కానిస్టేబుళ్లు పట్టుకున్నారు. బేగంపేట్ ఆర్పీఎఫ్ ఎస్సై నసీమా తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో శుక్రవారం మధ్యరాత్రి సమయంలో సికింద్రాబాద్ డివిజన్ ఆర్పీఎఫ్ నాగమ్మ శక్తి మహిళా కానిస్టేబుళ్లు సుధ, వందనలు మాటువేశారు. రైలు ప్రయాణికులు రైలు ఎక్కే సమయంలో ప్రయాణికుల సెల్‌ఫోన్ కొట్టేస్తుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అదేవిధంగా మరోచోట రైల్వే స్టేషన్‌లో రైలు ఎక్కుతున్న ప్రయాణికుల జేబుల నుంచి సెల్‌ఫోన్ కొట్టేసిన మరో నిందితుడిని ఆర్పీఎఫ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి నుంచి సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

లష్కర్ బోనాల జాతర ఘనంగా నిర్వహించాలి

● ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

సికింద్రాబాద్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): లక్షలాది మంది భక్తులు తరలివచ్చే లష్కర్ బోనాల జాతరను ఘనంగా నిర్వహించాలని అధికారులను సనత్‌నగర్ శాసనసభ్యుడు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆదేశించారు. ఈనెల 21, 22వ తేదీల్లో సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళి బోనాల జాతర నేపథ్యంలో శనివారం ఆయన ఆలయ పరిసరాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా జాతర ఏర్పాట్లపై అన్ని విభాగాల అధికారులతో సమీక్షించారు. అనంతరం తలసాని మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన సికింద్రాబాద్ బోనాల ఉత్సవాలకు తెలుగు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివస్తారని, వారు ఎటువంటి ఇబ్బందులు పడకుండా శాఖల మధ్య సమన్వయం ఏర్పరచుకుని సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 21వ తేదీన బోనాలకు, 22వ తేదీన రంగం (భవిష్యవాణి), అంబారీపై అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. జీహెచ్‌ఎంసీ బేగంపేట్ సర్కిల్ ఉపకమిషనర్ సమ్మయ్య, శాంతిభద్రతల అదనపు డీసీపీ అశోక్, ఏసీసీ సర్దార్‌సింగ్, ఇన్‌స్పెక్టర్ పరశురాం, వాటర్ బోర్డు జీఎం వినోద్, శానిటేషన్ డీఈ శ్రీనివాస్, క్రిస్టోఫర్, ఫైర్ ఆఫీసర్ మోహన్‌రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటి, ఆలయ ఈఓ మనోహర్‌రెడ్డి, చైర్మన్ కామేశ్వర్‌రావు, దక్కన్ మానవ సేవా సమితి అధ్యక్షుడు ధర్మవీర్, కొంకా రఘుమోహన్, మాజీ కార్పొరేటర్లు అత్తెల్లి మల్లిఖార్జున్‌గౌడ్, కిరణ్మయి, అత్తెల్లి శ్రీనివాస్‌గౌడ్, దయానంద్ రావు, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



అధికారులకు సూచనలు చేస్తున్న తలసాని



ఉజ్జయినీ మహాకాళి అమ్మవారిని శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తున్న రాంగోపాల్‌పేట్ కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్

- సికింద్రాబాద్,ఆంధ్రజ్యోతి

తక్షణమే అభివృద్ధి పనుల పూర్తి చర్యలు చేపట్టాలి

పద్మారావునగర్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): అసంపూర్ణంగా ఉన్న అభివృద్ధి పనులను తక్షణమే పూర్తిచేయటానికి తగిన చర్యలు చేపట్టాలని సనత్‌నగర్ శాశనసభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారం దిశగా శనివారం ఆయన వివిధ శాఖల అధికారులతో కలసి బన్సీలాల్‌పేట్ డివిజన్ పరిధిలోని బండమైసమ్మనగర్ డీక్లాస్ బస్తీలో పర్యటించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. వెంటనే ప్రజల సమస్యల పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. డివిజన్ కార్పొరేటర్ కుర్మ హేమలత, ఈఈ సుదర్శన్, జలమండలి జీఎం వినోద్, డీజీఎం శశాంక్, స్ట్రీట్‌లైట్స్ ఏఈ భరత్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ క్రిస్టోఫర్, శానిటేషన్ డీఈ శ్రీనివాస్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.



పార్కులో మొక్కలు నాటుతున్న బంజారానగర్ కాలనీ సొసైటీ సభ్యులు

మానవ మనుగడకు చెట్లు దోహదం

● బంజారానగర్ కాలనీ సొసైటీ సభ్యులు

తిరుమలగిరి, జూలై 13 (ఆంధ్రజ్యోతి): తిరుమగిరి బంజారానగర్ కాలనీలో శనివారం వనమహోత్సవంలో భాగంగా కాలనీకి చెందిన మహిళలు, కాలనీ సొసైటీ సభ్యులు కలిసి పార్కులో మొక్కలు నాటారు. మానవ మనుగడకు చెట్లు ఎంతో దోహదపడతాయని వారంతా అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు వైవి.రావు, వెంకటలక్ష్మి, జయలక్ష్మి, అస్లం, మూర్తి, ప్రసాద్, నాయర్, లక్ష్మణ్, కుమార్‌లు పాల్గొన్నారు.



పాండురంగ విఠలేశ్వర వెంకటాద్రి స్వామి ఆలయం

నేటి నుంచి పాండురంగ విఠలేశ్వర వెంకటాద్రి స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు

రెజిమెంటల్‌బజార్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ ఈస్ట్ మెట్రో స్టేషన్ వద్ద గల పాండురంగ విఠలేశ్వర వెంకటేశ్వరస్వామివారి ఆలయ బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయని, ఈ ఉత్సవాలు 14వ తేదీ నుంచి 18వ తేదీ వరకు జరుగుతాయని ఆలయ ఈవో సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో పారాయణం, బ్రహ్మోత్సవ అంకురార్పణ, 15వ తేదీన చిత్తా నక్షత్రం సందర్భంగా అన్ని కోర్కెలు తీర్చే శ్రీ సుదర్శన నారసింహ హవనము, 16వ తేదీన సకల విద్యాప్రాప్తికై లక్ష్మీహయగ్రీవ హవనము, శ్రీ రాధా రుక్మిణీ సమేత పాండురంగ విఠలేశ్వరస్వామి వారి తిరుకల్యాణం, 17వ తేదీన తొలి ఏకాదశిని పురస్కరించుకుని బ్రహ్మీముహూర్తంలో ఏకాంత అభిషేకము, తులసి అర్చనలు, సకల దోష నివారణ కోసం, సకల ఆరోగ్య ప్రాప్తి కోసం శ్రీ ధన్వంతరి హవనము, స్వామివారి దివ్య రథోత్సవము, 18వ తేదీన సామూహిక శ్రీ లక్ష్మీ కుంకుమార్చన,మహాపూర్ణహుతి, అన్నప్రసాద వితరణ, శ్రీ పుష్పయాగం, దేవతోద్వాసన, ఉత్సవ పరిసమాప్తి స్వస్తి పూజలు ఉంటాయని ఈవో తెలిపారు.

ద్విచక్ర వాహనాల చోరీ ముఠా అరెస్టు - 12 బైక్‌లు స్వాధీనం

హైదరాబాద్ సిటీ, జూలై 13 (ఆంధ్రజ్యోతి): వివిధ ప్రాంతాల్లో రెక్కీ చేసి, ద్విచక్ర వాహనాలను చోరీ చేస్తున్న దొంగల ముఠాను పట్టుకున్నారు మీర్‌చౌక్ పోలీసులు. మొత్తం ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. సౌత్‌జోన్ డీసీపీ స్నేహమెహరా శనివారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ఉప్పుగూడకు చెందిన గాదె శివరాజ్, బోడుప్పల్‌కు చెందిన మల్లం గణేష్, వలిగొండకు చెందిన పులిపల్లుల శివ, నకిరేకల్‌కు చెందిన మల్లం నర్సింహ, తిప్పర్తికి చెందిన ఏపూరి విద్యాసాగర్‌లు ఒక ముఠాగా ఏర్పడి నగరంలోని పలు ప్రాంతాల్లో రెక్కీ చేసి, ద్విచక్ర వాహనాలు చోరీ చేస్తున్నారు. వాటిని ఇతర జిల్లాలకు తరలించి తక్కువ ధరకు అమ్మేసి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ క్రమంలో జూన్ 29న మీరాలంమండి వద్ద నరేష్‌కుమార్ అనే వ్యాపారి తన హోండా యాక్టీవాను పార్కింగ్ చేయగా.. ఎవరో దుండగులు చోరీ చేశారు. దాంతో బాధితుడు మీర్‌చౌక్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దాంతో రంగంలోకి దిగిన మీర్‌చౌక్ పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా టెక్నికల్ ఎవిడెన్స్‌ను సేకరించి దొంగల ముఠాను పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 12 బైక్‌లను రికవరీ చేశారు.



వరల్డ్ కాంగ్రెస్ బ్రోచర్ విడుదల చేస్తున్న డాక్టర్ దీపక్ రౌత్, డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ ఝాన్సీరాణి తదితరులు

28న సంప్రదాయ వైద్యంపై వరల్డ్ కాంగ్రెస్

సికింద్రాబాద్, జూలై 13(ఆంధ్రజ్యోతి): అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే సాంప్రదాయ వైద్యమే శరణ్యమని, అందుకే సంప్రదాయ వైద్య ప్రాముఖ్యతను ప్రజలకు మరింత వివరించడానికి సాంప్రదాయ వైద్యంపై ఈనెల 28వ తేదీన ప్రపంచ స్థాయి సదస్సు నిర్వహించనున్నట్టు హోలిస్టిక్ మెడిసిన్ రీసెర్చ్ ఫౌండేషన్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు డాక్టర్ దీపక్‌రౌత్, డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు. సికింద్రాబాద్‌లోని మల్టీథెరపీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో శనివారం జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ వరల్డ్ కాంగ్రెస్ పేరిట కింగ్‌కోఠిలోని భారతీయ విద్యాభవన్‌లో నిర్వహించనున్న ఈ సదస్సుకు ప్రపంచంలోని పలు దేశాల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. తెలంగాణలో సాంప్రదాయ వైద్యానికి మరింత ప్రాచుర్యం కల్పించడమే తమ ఉద్దేశ్యమని చెప్పారు. భద్రత, సమర్థత, నాణ్యతతో ప్రజలను ఆరోగ్యంగా ఉంచడంలో సాంప్రదాయ ఔషధం కీలకపాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. కాగా ఈనెల 21వ తేదీ నుంచి 30వ తేదీ వరకు 10 రోజుల పాటు ఉచిత ఆరోగ్య శిబిరాలు, క్లినికల్ రీసెర్చ్ ట్రైనింగ్, హై ప్యానల్ డిస్కషన్, అవగాహన ర్యాలీ, వేప మొక్కలు నాటడం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు వెల్లడించారు. గైనకాలజిస్ట్, డాక్టర్ గీత నాగశ్రీ (గచ్చిబౌలి కేర్ ఆస్పత్రి), డాక్టర్ ఝాన్సీరాణి, డాక్టర్ అంకిత (బిర్లా ఫెర్టిలిటీ-బంజారాహిల్స్), శ్రీనివాస్, బొల్లమల్ల నర్సింగ్‌రావు, రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ గులాం హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



మహిళల హక్కులపై సదస్సులో శోభ

మహిళలకు పౌష్టికాహారం అవసరం

రుద్రవీణా మహిళామండలి వ్యవస్థాపక అధ్యక్షురాలు నక్కల శోభ

అడ్డగుట్ట, జూలై 13 (ఆంధ్రజ్యోతి): నెలసరి సమయంలో పడే ఇబ్బందులపై మహిళలు జాగ్రత్త వహించాలని రుద్రవీణా మహిళామండలి వ్యవస్థాపక అధ్యక్షురాలు నక్కల శోభ సూచించారు. శనివారం అడ్డగుట్ట డివిజన్ శాస్త్రినగర్‌లో రుద్రవీణా మహిళామండలి కార్యాలయంలో ఉజాస్ అనే పేరుతో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు నెలసరి సమయంలో పడే ఇబ్బందుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, పూర్వకాలం పద్ధతులు వాడకుండా చూసుకోవాలన్నారు. అదేవిధంగా మహిళలు పౌష్టికాహారం బాగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో దివ్యదిశ స్వచ్ఛంద సంస్థ కో-ఆర్డినేటర్ ప్రియాంక, పల్లవి, పూజ, రుద్రవీణ మహిళా సంఘం ప్రతినిధులు మహాలక్ష్మిలు పాల్గొన్నారు.



తుకారాంగేట్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన శంకర్‌ను శనివారం బీజేపీ నేతలు కన్నాభిరాం, నరేందర్, సాయిబాబా, ఉదయ్‌కుమార్, మహేష్, హంసరాజు, రవీందర్, మహేందర్, మహిళా నాయకురాలు కళావతి, చిరంజీవి, ప్రేమలత, రాజ్‌కుమార్, వేణు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు

- అడ్డగుట్ట,ఆంధ్రజ్యోతి

పుస్తక పఠనంపై ఆసక్తిని పెంచడం గొప్ప విషయం

● హైదరాబాద్ డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రీనివాస్

పద్మారావునగర్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులలో పుస్తక పఠన ఆసక్తిని పెంపొందించడానికి హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న ఆకర్షణ సతీష్ చేస్తున్న కృషి అభినందనీయమని హైదరాబాద్ డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రీనివాస్ అన్నారు. బోయగూడలోని నవజీవన అనాథ బాలికల హాస్టల్‌లో ఆకర్షణ వారి తల్లిదండ్రుల సహకారంతో ఏర్పాటుచేసిన ఓపెన్ లైబ్రరీని ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.. అతిచిన్న వయసులోనే ఆకర్షణ ఒక సంఘటన ద్వారా స్ఫూర్తి పొంది వేల పుస్తకాలను సేకరించి తెలుగు రాష్ట్రాలతో పాటుగా తమిళనాడులో అనేక లైబ్రరీలను ఏర్పాటుచేయడం గొప్ప విషయమని అన్నారు. ఆమె చేస్తున్న సేవలకు గుర్తింపుగా రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ, ప్రధాని మోదీ వంటి ప్రముఖులు ఆమెను అభినందించారని, ఈ లైబ్రరీని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఆకర్షణ తండ్రి సతీష్‌కుమార్ మాట్లాడుతూ.. కోవిడ్ వంటి ప్రాణాంతక వ్యాధి ప్రబలుతున్న 2021వ సంవత్సరంలో ఎంఎన్‌జే కేన్సర్ ఆస్పత్రిలో రోగులకు ఆహారం అందిస్తున్న సమయంలో ఓ రోగి తనకు కాలక్షేపానికి పుస్తకాలు కావాలని అడగడంతో తన కూతురుకు కలిగిన ఆలోచనకు ప్రతిరూపమే ఓపెన్ లైబ్రరీల ఏర్పాటు అని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు వివిధ ప్రాంతాలలో 14 లైబ్రరీలను ఏర్పాటు చేశామని, అపార్టుమెంటువాసులు, స్నేహితులు బంధువుల నుంచి ఇప్పటి వరకు దాదాపుగా 9 వేల పుస్తకాలను సేకరించామని పేర్కొన్నారు. తన కుమార్తె చేస్తున్న సేవలను గుర్తించిన ప్రధాని మోదీ ఈ విషయాన్ని సెప్టెంబర్ 24, 2023 మన్‌కి బాత్ 105వ ఎపిసోడ్‌లో ప్రస్తావించారని, భవిష్యత్‌లో 25వ లైబ్రరీ ప్రారంభోత్సవానికి స్వయంగా హాజరవుతానని ప్రధాని మాటిచ్చారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో హైదరాబాద్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు తస్నీరు ప్రమోద, విజయభాస్కర్, సయ్యద్ నబీ, జీవిత, హైదరాబాద్ యూనిసెఫ్ ప్రోగ్రామ్ మేనేజర్ డేవిడ్‌రాజ్, ఇష్లా రిటైర్డ్ ప్రొఫెషనల్ అసిస్టెంట్ (లైబ్రరీ) టీవీ ప్రఫుల్లా చంద్ర, బాలికలు, నన్స్, సిబ్బంది పాల్గొన్నారు.



కార్యక్రమానికి హాజరైన అతిథులతో ఆకర్షణ సతీష్



తుకారాంగేట్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నేతలు

డబుల్ బెడ్‌రూంల్లో సౌకర్యాలు కల్పించాలి

● సీపీఎం జోన్ కార్యదర్శి అజయ్‌బాబు

అడ్డగుట్ట, జూలై 13 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లలో కనీస సౌకర్యాలు కల్పించాని సీపీఎం సికింద్రాబాద్‌జోన్ కార్యదర్శి ఎం.అజయ్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించి పేదల ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం సహాయం అందించాలన్నారు. అర్హులైన పేదలందిరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని, ఆర్టీసీ బస్సులను రెట్టింపు చేయాలని నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జోన్ కమిటీ నాయకులు ఆర్.మల్లేష్, బాలయ్య, గోపాల్, మధు, ఎల్లయ్య, షేక్‌ఫాతిమా, శానమ్మ, శైరున్నిసాపాల్గొన్నారు.



మహిళా కండక్టర్ల సదస్సులో మాట్లాడుతున్న ఎస్‌డబ్ల్యూ యూఐఎన్‌టీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్‌డీ.చంద్రశేఖర్, నేతలు

మహిళా కండక్టర్లకు సెకండ్‌షిఫ్ట్ డ్యూటీలు వద్దు

● ఎస్‌డబ్ల్యూయూఐఎన్‌టీయూసీ

హైదరాబాద్‌సిటీ, జూలై 13 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీలో మహిళా కండక్టర్లకు సెకండ్‌షిఫ్ట్ డ్యూటీలు నిలిపివేయాలని ఎస్‌డబ్ల్యూయూ ఐఎన్‌టీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్‌డీ.చంద్రశేఖర్ అన్నారు. ఎస్‌డబ్ల్యూ యూఐఎన్‌టీయూసీ మహిళా విభాగం ఆధ్వర్యంలో తెలంగాణ ఆర్టీసీ మహిళా కండక్టర్ల సదస్సు ను శనివారం నిర్వహించారు. సదస్సులో మహిళా కండక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన మాట్లాడుతూ ఆర్టీసీలో మహిళా కండక్టర్ల పాత్ర చాలా ప్రధానమైందన్నారు. ప్రధానకార్యదర్శి అబ్రహం మాట్లాడుతూ చిన్నచిన్న కేసుల్లో మహిళా కండక్టర్లను సస్పెండ్ చేయవద్దని సూచించారు. కొంతమంది అధికారులు మహిళా కండక్టర్లకు కష్టమైన డ్యూటీలేవేస్తూ వేధిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సునీల్ శ్రీబెన్ సుశీల్, జక్కుల మల్లేష్, ఆఫీస్‌ఖాన్, సుధాకర్, ఎల్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్‌రెడ్డి నుంచి నియామక పత్రాన్ని అందుకుంటున్న ఊట్ల కిరీటా

బీజేపీ సనత్‌నగర్ నియోజకవర్గ మైనార్టీ మోర్చా కన్వీనర్‌గా ఊట్ల కిరీటా

బేగంపేట, జూలై 13 (ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్ నియోజకవర్గం బీజేపీ మైనార్టీ మోర్చా కన్వీనర్‌గా బన్సీలాల్‌పేటకు చెందిన ఊట్ల కిరీటా నియమింతులయ్యారు. శనివారం బేగంపేటలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్‌రెడ్డి, బీజేవైఎం నేత మర్రి పురురవారెడ్డి ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీజేపీలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఉంటుందని, అందుకు ప్రధాని నరేంద్ర మోదీ మహిళా బిల్లు తీసుకురావడమే నిదర్శనమన్నారు.

కుస్తీ పోటీల్లో సత్తా చాటిన బల్కంపేట యువకుడు



కుస్తీ పోటీల్లో రజత పతకం సాధించిన దుర్గా ప్రసాద్

అమీర్‌పేట, జూలై 13 (ఆంధ్రజ్యోతి): ఇటీవల నగరంలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగిన రెజ్లింగ్ (మల్ల యుద్ధం) కుస్తీ పోటీల్లో బల్కంపేట వీరహనుమాన్ వ్యాయామశాలకు చెందిన ముత్యాల దుర్గాప్రసాద్ సత్తా చాటారు. 72 కేజీల విభాగంలో తృతీయ స్థానంలో నిలిచిన దుర్గాప్రసాద్ కాంస్య పతకం సాధించారు. ఈ సందర్భంగా బీజేఆర్ నగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మిరియాల నవీన్ రాజ్ దుర్గాప్రసాద్‌కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒకే వ్యాయమశాలలో శిక్షణ పొంది మెడల్స్ సాధించిన యువకుల పట్ల శిక్షణ ఇచ్చే పహిల్వాన్ వివక్షత చూపడం సరియైంది కాదన్నారు. ఈ వ్యాయామశాలలో నలుగురు యువకులు మెడల్స్ సాధించగా, కేవలం ముగ్గురిని మాత్రమే విజేతలుగా నిలిచినట్లు ప్రకటించి దుర్గాప్రసాద్‌ను పరిగణలోకి తీసుకోకపోవడం దురదృష్టకరమన్నారు. ఈవిషయమై బస్తీవాసులతో కలిసి రాజు పహిల్వాన్‌ను నిలదీస్తామన్నాడు.

రోడ్లపై ఏర్పడిన గుంతలకు మరమ్మతులు చేయండి

నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని వాయుపురి కాలనీలో ప్రధాన, అంతర్గత రోడ్లల్లో ఏర్పడిన గుంతల కారణంగా స్థానికులు, ప్రయాణికులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలకు చిన్నగా ఏర్పడిన గుంతలు రోజురోజుకు పెద్దవిగా మారుతున్నాయి. దీంతో ఈ రోడ్లపై ప్రయాణించాలంటే ప్రయాణికులు, పాదచారులు భయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కాలనీలోని రోడ్ల గుంతలకు వెంటనే మరమ్మతులు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.